## శృతి మించుతున్న డిజె శబ్దాలు




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నా..




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 272 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- శుక్రవారం 27 సెప్టెంబర్ 2024



- నాణ్యత విషయంలో రాజీపడరాదు
- 700 మంది ఎఇఇలకు నియామక పత్రాలు
- ఐదేళ్లకే కుప్పకూలడంతో కోట్లు వృధా
- గత ప్రభుత్వ నిర్వాకంపై సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

### అధికారుల తప్పిదానికి సాక్ష్యం

# కాళేశ్వరం

**హైదరాబాద్,సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** అధికారులు జీవితంలో ఎలాంటి తప్పు చేయకూడదో దానికి ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నీటి పారుదల శాఖలో కొత్తగా ఎంపికైన 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎం చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. పైఅధికారులు చెప్పారని నాణ్యత, నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దని అన్నారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవు. నాణ్యతగా లేకుంటే.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు లక్షల ఎకరాలకు నీళ్లు, విద్యుత్ ఇస్తున్నాయి. కానీ, ఐదేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కూలిపోయింది. నిర్మాణం పూర్తి కాకముందే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా అధ్యయనం చేయాలి. ఈ ప్రాజెక్టును గత పాలకులు ప్రపంచ అద్భుతంగా వర్ణించారు. కాళేశ్వరం విషయంలో ఎవరిని బాధ్యులుగా చేయాలి? క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. నిర్మాణ సామగ్రి నాణ్యతగా లేదని ఇంజినీర్లు వెనక్కి పంపి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఒక దేశం గొప్పతనాన్ని చెప్పేది ఆ దేశంలోని నిర్మాణాలు, కట్టడాలే అని సీఎం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నీళ్లు కీలకమైన అంశమని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నీళ్లు మన జీవన విధానంలో ఓ భాగమని.. వ్యవసాయం, నీళ్లు తెలంగాణ ప్రజల భావోద్వేగమని అన్నారు. ఏఈఈలకు ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగమని వ్యాఖ్యానించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగితే మంచి అవగాహన వస్తోందని.. క్షేత్ర స్థాయిలో తిరిగి నిర్ణయాలు తీసుకుంటే తప్పులు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని సూచించారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవని.. నాణ్యత లేకుంటే నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఈ రోజు వరకు నిలబడ్డాయని అన్నారు.. ఐదేళ్ల ముందు మన కండ్లముందే కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రం కూలిపోయిందని బీఆర్ఎస్‌పై ÷ర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు గొప్పలు చెప్పిన మ్యాన్ మేడ్ వండర్ ప్రాజెక్ట్ కూలిపోయిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. తప్పులు చేయకుండా ఉండేందుకు కొత్తగా ఎన్నికైన వాళ్లకు కాళేశ్వరం ఓ ప్రయోగశాలగా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో చర్యలు తీసుకుంటే అసలు ఇరిగేషన్ డిపార్ట్ మెంటే ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లు సాగునీటిపై ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు.

### దేశీయంగా మూడు సూపర్

# కంప్యూటర్ల అభివృద్ధి

- పరమ్ రుద్ర కంప్యూటర్లను ప్రారంభించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశీయంగా అభివృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనల కోసం రూ.130 కోట్లతో పుణె, ఢిల్లీ, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను నుంచి ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం రూ.850 కోట్లతో రూపొందించిన హై-పెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను సైతం ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజును శాస్త్ర, సాంకేతిక రంగంలో చాలా గొప్ప విజయాలు సాధించిన రోజుగా పేర్కొన్నారు. సాంకేతిక విప్లవ యుగంలో కంప్యూటింగ్ సామర్థ్యం జాతీయ సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ సాంకేతిక విప్లవంలో మన వాటా బిట్స్, బైట్స్‌లో కాదు.. టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారతదేశం సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌ను నిర్మించడంతో పాటు ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని.. దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలన్నారు.

# సిరిసిల్ల నేతకు ఉరేసిన రేవంత్




- బతుకమ్మ ఆర్డర్లు బంద్ పెట్టారు
- నేతన్నల ఆత్మహత్యలు నిరోధించాం
- ఇప్పుడేమో మళ్లీ పాతరోజులు వచ్చాయ్
- బిఆర్ఎస్ నేత కెటిఆర్ ఘాటు విమర్శలు

**రాజన్న సిరిసిల్ల,సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రం ఏర్పడ్డాక ఎనిమిదేండ్ల పాటు సిరిసిల్ల నేతన్నలను అన్ని రకాలుగా ఆదుకుని, చేతి నిండా పని కల్పించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సిరిసిల్లను మరో తిర్పూర్ చేయాలని సంకల్పించాం.. కానీ ఈ పిచ్చోడికి అర్థం కావడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగినట్టు తెలంగాణలో ఆత్మహత్యలు జరగొద్దని చెప్పి ఎనిమిదేండ్ల పాటు 3,312 కోట్ల ఆర్డర్లు సిరిసిల్లకు ఇచ్చారు. దీంతో ఆత్మహత్యలు బంద్ అయ్యాయి. ఆదాయం డబుల్ అయింది. ఈ క్రమంలోనే ఆధునీకరణ వైపు ఆలోచనలను చేస్తూ సిరిసిల్లను మరో తిర్పూర్ చేయాలని కేసీఆర్ సంకల్పించారు . రెండు మూడు బస్సుల్లో తమిళనాడులోని తిర్పూర్, కోయంబత్తూరుకు నేతన్నలను పంపించాం. ఎందుకంటే మరో తిర్పూర్ మాదిరిగా సిరిసిల్లను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో. జీతాలు డబుల్ అయి, ఆత్మహత్యలు ఆగి ఇప్పుడిప్పుడు ముఖం తెలివికి వస్తున్న సమయంలోనే మా ప్రభుత్వం పోయి దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అని కేటీఆర్ తెలిపారు. నా మీద కోపంతో.. ఆ కక్షను సిరిసిల్ల ప్రజలు, నేతన్నల మీద తీర్చుకుంటున్నారు రేవంత్. మొత్తం బతుకమ్మ చీరలు ఆర్డర్లు బంద్ చేశారు. బతుకమ్మ చీరల్లో కుంభకోణం లంబకోణం జరిగిందని డైలాగ్‌లు కొట్టారు. ఎంక్వైరీ చేసుకోమని శాసనసభా వేదికగా చెప్పాను. సూరత్ నుంచి తీసుకొచ్చారని సీఎం సన్నాయి నొక్కులు నొక్కబోతే.. మొదటి ఏడాది కొంత తెచ్చాం.. ఆ రోజున్న డైరెక్టర్రే, ఇప్పుడు సెక్రటరీగా ఉన్నారు. ఎంక్వైరీ చేసుకోమని చెప్పాను. కానీ ముందుకు రాలేదు. కుంభకోణం లేదు.. లంబకోణం లేదు.. నీవు ఓ పిచ్చోడివి అని చెప్పాను. మీ ప్రభుత్వం వచ్చాక పెద్ద పెద్ద మాటలు నరికారు మంత్రులు, స్థానిక నాయకులు. చేనేత కార్మికులకు 365 రోజులు ఉపాధి కల్పిస్తామన్నారు. నాలుగైదు రోజులైతే 11 నెలలో అడుగు పెడుతుంది ఈ ప్రభుత్వం. మరి ఈ కాలంలో ఏం సాధించారు. మా ప్రభుత్వంలో మొత్తం తొమ్మిదిన్నరేండ్లలో

వివరాలు 2లో

# కాంగ్రెస్ తుఫాన్‌లో బిజెపి కొట్టుకుపోవడం ఖాయం



- హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్

**ఛండీగఢ్,సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ప్రధాని మోదీ పక్కా ప్రణాళిక ప్రకారం ఉపాధి రంగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. దేశంలో ఉద్యోగాల కొరతకు మోదీ కారణం కాదా? అని ప్రశ్నించారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చండీగఢ్‌లో పర్యటించారు. ప్రధాని మోదీ ప్రజలను విభజించి పాలిస్తు న్నారనీ, ఒకరిని చూసి మరొకరు అసహ్యించుకునేలా తయారు చేశారని మండిపడ్డారు. హరియాణాలో భాజపా కుప్పకూలడం ఖాయమని, తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తుపాను రాబోతోంది. అందులో భాజపా కొట్టుకుపోవడం పక్కా. రాష్ట్రాన్ని ఆ పార్టీ సర్వనాశనం చేసింది. అందుకు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారు. ఇటీవల అమెరికా వెళ్లినప్పుడు అక్కడ ఉంటున్న హరియాణా వాసులను కలిశాను. డల్లాస్, టెక్సాస్‌లో ఒక్కో గదిలో 15 నుంచి 20 మంది ఉన్నారు. ఇక్కడికెలా వచ్చారని అడిగితే.. హరియాణాలో కనీసం ఉపాధి దొరకడం లేదు. ఎలాగైన బతుకుసాగించాలన్న ఉద్దేశంతో ప్రమాదకర స్థితిలో కజకిస్థాన్, తుర్కియే, దక్షిణ అమెరికా దేశాలు దాటి వచ్చి ఇక్కడ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. కొందరు తమ వ్యవసాయ భూమిని విక్రయించి, ఆ డబ్బులతో అమెరికా వెళ్లినట్లు చెప్పారు. ఇక్కడే ఉపాధి అవకాశాలు ఉంటే యువతకు ఇలాంటి గతి పట్టేదా? ప్రజల తలరాతలు మారాలంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని రాహుల్ గాంధీ అన్నారు.

# దుబ్బాకలో కాంగ్రెస్, బిఆర్ఎస్ వర్గాల మధ్య రగడ



**దుబ్బాక, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ వర్గాల మధ్య రగడ చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాకలో నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, ఎంపీ రఘునందన్ రావు, స్థానిక బిఆర్ఎస్ ఎంఎల్ఏ కొత్త ప్రభాకర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఇంఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అయితే అధికారిక కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావడాన్ని బిఆర్ఎస్ వర్గాలు తప్పుబట్టాయి. వేదికపై శ్రీనివాస్ రెడ్డి ఉండవద్దని ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. ఇరు పార్టీల నాయకులతో పాటు బిజెపి నేతలు కూడా పోటాపోటీ నినాదాలు చేశారు. ఒకరినొ కరు తోసుకోవడం జరిగింది. చివరికి పోలీ సులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అధికారిక కార్యక్రమం కావడంతో చివరకు వేదిక మీది నుంచి శ్రీనివాస్ రెడ్డి దిగిపో యారు. రసాభాస మధ్య మంత్రి సురేఖ చెక్కులను పంపిణీ చేశారు.

# నా భర్త మరణంలో ఎవరి ప్రమేయం లేదు..!

**పరకాల, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** నా భర్త కడార్ల రామాచారి(52) మరణంలో నాకు ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు రామాచారి భార్య అన్నపూర్ణ తెలిపారు. వివరాలకు వెళ్తే.. పరకాల పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్ నివాసం ఉండే మేము, ఈ నేపథ్యంలో కులవృత్తిలో భాగంగా షాప్ పెట్టి గోల్డ్ వర్క్ చేస్తుండేవాడు.. అయితే గత కొన్ని ఏళ్లుగా పని లేక ఇబ్బంది పడుతుండేవాడు.. ఈ క్రమంలో ఈనెల 25న షాప్ నుండి ఇంటికి రాకపోవడంతో.. నేను వెళ్లి చూడగా.. షాప్ క్లోజ్ చేసి ఉంది. నేను ఫోన్ చేస్తే షాప్ లోనే పడుకుంటున్నాను.. అని చెప్పడంతో నేను ఇంటికి వెళ్ళాను, తిరిగి ఉదయం ఇంటికి రాకపోవడంతో షాపుకు వెళ్లగా.. అలాగే క్లోజ్ చేసి ఉంది. ప్రక్క షాపు వారి సహాయంతో షట్టర్ తీసి చూడగా షాపులోనే ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు. నా భర్త రామాచారి ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్య చేసుకున్నాడని, ఇందులో ఎలాంటి ఎవరి ప్రమేయం లేదని, ఎవరి మీద అనుమానం లేదని పోలీసు వారికి ఇచ్చిన ఫిర్యాదులు అన్నపూర్ణ పేర్కొన్నారు.

# రాశి స్విఫ్ట్ మెగా పత్తి ప్రదర్శన క్షేత్రం



**రామడుగు,సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని రుద్రారంలో రాశి సీడ్స్ నూతన పత్తి రకం రాశి స్విఫ్ట్ బిజి 2 ఫీల్డ్ నాగం మోహన్ అనే రైతు చేనులో పత్తి మెగా ఫీల్డ్ డే ప్రదక్షణ కేంద్రాన్ని రాశి సీడ్స్ వారు ఏర్పాటు చేశారు.రాశి స్విఫ్ట్ తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడించే హైబ్రిడ్ రసం పీల్చుపురుగులను పచ్చ దోమ తెల్ల దోమ తామర పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుంది పత్తి తీత సులభం ప్రస్తుత కాలంలో తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే హైబ్రిడ్ రాశి స్విఫ్ట్ అని కంపెనీ ఆర్ బి ఎం ప్రదీప్ కుమార్ టి ఎస్ ఎం వెంకటరమణారెడ్డి తెలిపారు.పి ఓ లు కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి దుర్గం శ్యామ్ ,రుద్రరం, రంగసాయిపల్లె కట్నపెల్లి, గౌండ్లపల్లే మల్లన్నపల్లె, సంబయపల్లె గ్రామాలకు చెందిన సుమారు సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

# నేడు మార్కెట్ కమిటీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ



**రామడుగు,సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యు న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావు పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్ గా బొమ్మర వేణి తిరుమల తిరుపతి వైస్ చైర్మన్ గా పిండి సత్యం పాలకవర్గ సభ్యులను నియమించినట్లు వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు ఉత్తరుడు జారీ చేశారు. కాగా శుక్రవారం నూతనంగా ఎంపికైన పాలకవర్గం పదవి బాధ్యతలుచేపట్టనున్నారు.

# సిరిసిల్ల నేతకు ఉరేసిన రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

సిరిసిల్లకు 3,312 కోట్ల ఆర్డర్లు ఇచ్చాం. మరి మీరు 365 రోజులు ఉపాధి కల్పించాలని అనుకున్నారు కదా.. ఆర్డర్లు డబుల్ ఇవ్వాలి కదా. నోటికొచ్చినట్టు మాట్లాడటం సరికాదు. తెలిసీ తెలియని కాంగ్రెస్ సన్నాసుల మాటలకు ఆగం కావొద్దు. మీ తరపున కొట్లాడుతాం.. మీరు కూడా పోరాటానికి ముందుకు రావాలి. వారి ఎత్తుగడలకు ఆగం కాకండి అని కేటీఆర్ సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ ఉప ఎన్నికలు జరిగినా బీఆర్ఎస కు డిపాజిట్లు కూడా రావని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం అన్న విషయం తెలిసిందే. ఈ కామెంట్స్‌పై కేటీఆర్ స్పందించారు. పార్టీ మారిన 10 నియోజ కవర్గాల్లో ఉప ఎన్నికలు జరగడం ఖాయమని.. కడియంతో పాటు అందరూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో పార్టీ ఫిరాయించిన వారికి పరాభవం తప్పదని కేటీఆర్ విమర్శించారు.



# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నా..

- 24న సీఎం రేవంత్ రెడ్డిని కలిసాను
- ఇచ్చిన ప్రతీ రీప్రజెంటేషన్ పై సానుకూలంగా స్పందించారు
- త్వరలోనే ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయి..
- నవంబర్‌లో సీఎం గారి చేతుల మీదుగా శంకుస్థాపనలు..
- శాసనసభా పక్షాలను విలీనం చేసుకున్నప్పుడు గుర్తుకు రాలేదా ప్రజాస్వామ్యం
- కోర్టులపై, కోర్టు తీర్పులపై గౌరవం ఉంది
- ఎన్నికలు రావు... వచ్చినా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎజెండా పెట్టుకొని ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు నాపై నమ్మకంతో బ్రహ్మాండమైన మెజారిటీ అందించారాని అన్నారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా ఉంటే అభివృద్ధి, పరిపాలన సజావుగా ఉంటుందనే ఎవరెన్ని విమర్శలు చేసినా, పరోక్షంగా ఓడించాలని చూసినా ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉన్నానని అన్నారు. ఈ నెల 24న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధి పై చేర్చినట్లు తెలిపారు. ఇచ్చిన ప్రతీ రీప్రజంటేషన్ పై సానుకూలంగా స్పందించారాని వివరించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం వెనకబడిన నియోజకవర్గంగా, పేద ప్రజలు అధికంగా ఉన్న నియోజకవర్గంగా ఉందని అన్నారు. గత 10ఏళ్లలో నియోజకవర్గంలో రాజకీయ అవినీతి, అక్రమాలు రాజకీయం అంటే పదవులు, పథకాలు అమ్ముకోవడం అనే విధంగా చేశారని, కాని ఇప్పుడు రాజకీయం అంటే సంక్షేమం, ప్రజా సేవ, నీతి నిజాయితీ అనే కొత్త నిర్వచనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే నిజాయితీగా పని చేస్తూ రూపాయి ఆశించకుండా అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. కష్టపడి పని చేసే వారికే పదవులు వస్తాయని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి రావాలంటే 100పడకల అస్పత్రి నిర్మించాలని దానికి నిధులు, ఆర్టీసీ ల్యాండ్ అలాట్ మెంట్ చేయాలని కోరగానే సానుకూలంగా స్పందించిన సీఎం వెంటనే కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేశారాని అన్నారు. రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అయింది కాని కార్యాలయాలు లేవని చెప్పగానే సీఎం సానుకూలంగా స్పందించారాని అలాగే ఇంటిగ్రెటెడ్ స్కూల్ ఏర్పాటులో ఘనపూర్ నియోజకవర్గానికి అవకాశం కల్పిస్తానని చెప్పారని వెల్లడించారు. మేజర్ గ్రామ పంచాయతీ అయినా ఘనపూర్ ను మున్సిపాలిటీ గా అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పినట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తప్పకుండా ఏర్పాటు చేయాలని చెప్పడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. నీటి పారుదల శాఖకు సంబంధించి తెలిపిన పనులన్నింటిని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. అలాగే నియోజకవర్గంలో రూ.100కోట్లు ఆర్ అండ్ బి రోడ్లకు, మరో రూ. 100కోట్లు పంచాయతీ రాజ్ రోడ్లకు కేటాయించాలని కోరినట్లు వివరించారు. చిల్పూర్, వేలేరు మండలాల్లో మండల కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు ఇస్తానాని చెప్పినట్లు తెలిపారు. వీటన్నింటికి త్వరలోనే ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని, నవంబర్ నెలలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఉబిలోకి నెట్టారాని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని శాసనసభా పక్షాలను విలీనం చేసుకున్నప్పుడు ప్రజా స్వామ్యం గుర్తుకు రాలేదా అని మండిపడ్డారు. కోర్టుల పైన గౌరవం ఉందని కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగానే ఉందని తెలిపారు. నా 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటివి చాలా చూశానని అన్నారు. స్థాయిలేని మనుషుల గురించి నేను మాట్లాడానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి...

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, వక్ఫ్ బోర్డు చైర్మెన్‌కు కరీంనగర్ ముస్లిం జేఏసీ నేతల వినతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** గడచిన పది సంవత్సరాలలో గత ప్రభుత్వంలో హామీలు ఇచ్చి అమలు కాకుండా పెండింగ్ లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ ముస్లిం జేఏసీ అధ్యక్షుడు అబూబకర్ ఖాలీద్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ లో గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ శివారులోని చింతకుంట వద్ద అసంపూర్తిగా ఉన్న మైనారిటీ కమ్యూనిటీ హాల్కు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని, కరీంనగర్ లో మైనారిటీ స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయాలని, వక్ఫ్ బోర్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, మదీనా కాంప్లెక్స్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి కాంప్లెక్స్ ను ఆధునికరించాలని, ఉర్దూ మీడియం స్కూళ్లలో విద్యా వాలంటీర్లను నియమించాలని, ప్రస్తుత డీఎస్సీ లో ఉర్దూ మీడియం లో ప్రభుత్వం కేటాయించిన ఎస్సీ ఎస్టీ పోస్టులను డి రిసర్వ్ చేసి అర్హులైన అభ్యర్థులందరికీ ఉద్యోగాలు కల్పించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కరీంనగర్ ముస్లిం జేఏసీ నేతల వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ మూడు విభాగాలను కలిపి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి, చేయాల్సిన పనులు, పెండింగ్లో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి గల మార్గాలను అన్వేషించి అనంతరం ఈ మూడు విభాగాల రాష్ట్రస్థాయి చైర్మన్లను కరీంనగర్ కు రప్పించి వారి ఎదుట ఈ సమస్యలన్నింటినీ ప్రస్తావించి పరిష్కారం చేసేందుకు తానే స్వయంగా తాను హాజరై, సమావేశంలోనే అప్పటికప్పుడే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి ప్రభాకర్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ తో ఫోన్లో మాట్లాడారు కరీంనగర్ మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై కలిసి వాటి పరిష్కారానికి మార్గం చూపుదామని కోరారు. అనంతరం మంత్రి సూచనల మేరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయం చైర్మన్ అజమతుల్లా హుస్సేనీ తో కరీంనగర్ ముస్లిం జేఏసీ నేతలు భేటీ అయ్యారు. వాక్స్ బోర్డు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వక్ఫ్ ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు కరీంనగర్ నుంచి మొదలు పెడతామని, ఈ మూడు రోజుల్లో కరీంనగర్ జిల్లాలోని సమస్యలన్నింటిని రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలోని యావత్తు ఉద్యోగులు కరీంనగర్లో క్యాంపు ఏర్పాటు చేసి అప్పటికప్పుడే సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్, మజర్ మొహియుద్దీన్ సాజిద్, ఫసియుద్దీన్ నవాబ్, జమిలోద్దీన్, సమద్ నవాబ్, ఎండి తాజుద్దీన్, అబ్బాస్ సమీ, ఎస్ఏ మొహసీన్, సదర్ ఖాజీ మంఖబత్ ఖాన్, హాఫిజ్ జియఉల్లాహ్ ఖాన్, ఎంఏ ఖాలీద్, జమీల్, జుబేర్ అహ్మద్, వసిముద్దీన్, షోయబ్ లతీఫ్, లయిక్ ఖాద్రి, నిహాల్, అహ్మద్ అలీ, ఖాజాఖాన్,ఎంఏమతిన్, చాన్, జాఫర్, సాధక్ అలీలు పాల్గొన్నారు.

# కరీంనగర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ లో గల టూ టౌన్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. స్టేషన్ నందు పని చేస్తున్న సిబ్బందిని నామినల్ రోల్ ఆధారంగా ప్రతీ ఒక్కరిని పిలిచి, ఎవరెవరికి ఏయే విధులు కేటీయించబడ్డాయని వారు నిర్వహిస్తున్న విధులగురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో ఫలితాన్నిచ్చే విధంగా సందర్శనలు ఉండాలన్నారు. స్థానికంగా ఉండే శాంతి భద్రతల సమస్యలు, రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో అధికారుల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు.100 డయల్ కాల్స్ కి త్వరితగతిన స్పందించాలన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం రవాణా, మద్యం బెల్టు షాపుల నిర్వహణ వంటి అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపి, పట్టుబడిన వారిపై తగిన కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ డివిజన్ ఏసీపీ గోపతి నరేందర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఇన్స్పెక్టర్ పిట్టల విజయ్ కుమార్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# శృతి మించుతున్న డిజె శబ్దాలు

## - పండగలు పబ్బాల్లో కంట్రోల్ తప్పుతున్నారు

## - రౌంట్ టేబుల్ సమావేశంలో కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబాద్,సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యు న్యూస్):** డీజే శబ్దాలు శృతిమించిపోతున్నాయని.. వాటిని కట్టడి చేయాల్సి ఉందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. మతపరమైన ర్యాలీల్లో డీజేపీలు, టపాసుల వినియోగంపై ఆయన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు హాజరయ్యారు. అలాగే రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే రాజాసింగ్‌తో పాటు ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. డీజే శబ్దాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.డీజేలతో నివాసాల్లో వృద్ధులు ఇబ్బందులుపడుతున్నారని.. గుండె అదురుతుందని ఆందోళన చెందుతున్నారన్నారు. రానురాను డీజే శబ్దాలు శృతి మించిపోతున్నాయని.. గణెళశ్ ఉత్సవాలతో పాటు మిలాద్ ఉన్ నబీ సమయంలోనూ డీజేలతో నృత్యాలు విపరీతమయ్యాయన్నారు. పబ్‌లలో నృత్యాలు చేసినట్లు ర్యాలీల్లో చేస్తున్నారనన్నారు. ఈ డీజేలను నియంత్రించకపోతే ఆరోగ్యాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఆరోగ్య సమస్యలతో పాటు భద్రతకు సైతం ముప్పు ఉందన్నారు. డీజే శబ్దాలను కట్టడి చేయాలని అనేక సంఘాలు ఫిర్యాదు చేశాయన్నారు. ఈ క్రమంలోనే అందరి అభిప్రాయాలను తీసుకునేందుకు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశామని.. అందుకే అన్ని వర్గాలను సమావేశానికి ఆహ్వానించామన్నారు. అందరి అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని.. ఆ తర్వాత సర్కారు చర్యలు తీసుకుంటుందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు.



# భూమికోసం, భుక్తి కోసం బానిస సంఖ్యల విముక్తి కోసం పోరాడిన వీర మహిళ చాకలి ఐలమ్మ

- ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు..
- పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎంపీ డా. కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** భూమి కోసం.. భుక్తి కోసం.. బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన పోరాటంలో నిప్పుకణికగా నిలిచి ఆడది అబల కాదు సబల అని నిరూపించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా గురువారం హన్మకొండ హంటర్ రోడ్డులోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ గారని తెలిపారు. దొరల దాష్టీకానికి ఎదురుతిరిగి తన పంట గింజలు రక్షించడమే కాకుండా, నాటి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఎందరికో స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ సాయుధ పోరాటంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. అలాంటి గొప్ప వీర వనితకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ కోటిలోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టనున్నట్లు ప్రకటించారని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని ప్రతీ ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌ల ప్రతుల దగ్ధం



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆ జీవో కాపీలను హసన్పర్తి మండల కేంద్రంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు హసన్పర్తి మండల కన్వీనర్ పుల్ల అశోక్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం 2019లో వేతనాల కోడ్ 2020లో ఐ ఆర్ కోడ్, ఓఎస్ హెచ్ కోడ్, సామాజిక భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్ లను పార్లమెంట్లో ఆమోదించద్దని వాటిని వెంటనే రద్దుచేసి ముందు ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు నాలుగు లేబర్ కోడులను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ స్వదేశీ పెట్టుబడి దారులకు కట్టబెట్టిందని అన్నారు వాటివల్ల కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం వాటిల్లిందని పార్లమెంటులో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాసిందని, గత నాలుగు సంవత్స రాలుగా ఈ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మేలు సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్క చేయలేదని విమర్శించారుప్రస్తుతము ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల చట్టపరమైన కనీస హక్కులను హరిస్తున్నదని వీటివల్ల ప్రభుత్వంగా కార్మికులు మరియు ట్రేడ్ యూనియన్లు హక్కులు కోల్పోతాయని జీతాల పెంపుదల కోసం కార్మికుల కున్న బీర సారాల హక్కును కోల్పోయే ప్రమాదం ఉన్నదని కొత్త ట్రేడ్ యూనియన్ల నమోదు ప్రక్రియపై తీవ్ర ఆంక్షలు విధించ బడతాయని ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి రిజిస్ట్రార్లకు విస్తృత అధికారాలు కల్పించ బడ్డాయని కేంద్ర లేదా రాష్ట్ర కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించ బడుతున్న ప్రస్తుత ధ్రువీకరణ వ్యవస్థ తొలగించబడి ట్రేడ్ యూనియన్ నమోదును నిర్వహించడం చాలా కష్టమని 300 కంటే తక్కువ కార్మికులు పనిచేసే పరిశ్రమలకు స్టాండింగ్ ఆర్డర్స్ వర్తించవని ఆవేదన వ్యక్తం చేశారు కావున తక్షణమే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మండల కమిటీ సభ్యులు కనక స్వామి బాబు, రాజు, రాజయ్య, బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం..

- కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ అని, భూమికోసం, భుక్తి కోసం, బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాడిన స్ఫూర్తిని కొనసాగిస్తామని కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజు యాదవ్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నాయకులు నార్లగిరి రమేష్ అధ్యక్షతన గురువారం బాలసముద్రం లోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడు తూ.. బహుజన పోరుబిడ్డ, నిజాం నియంత్రత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత, ఓరుగల్లు పోరుబిడ్డ అని అన్నారు. దున్నేవాడికి భూమి దక్కాలని, పండించే వాడికే పంట దక్కాలని పోరాడిన ఉద్యమ వీరవనిత ఐలమ్మ అని తెలిపారు. బహుజన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం కో–ఆర్డినేటర్ పులి రజనీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడుతల సారంగపాణి, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, శ్రీనివాస్, హరినాథ్, మోహన్, రాజు, నాయకులు సుంచు కృష్ణ, సల్వాజీ రవీందర్ రావు, పరుశురాములు, రాజు, శ్రీనివాస్, శ్రీధర్ రావు, జానకిరాములు, రమేష్, అఫ్జల్, దేవి, రామ్మూర్తి, గంద్రకోట రాకేష్ యాదవ్, నగేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఐలమ్మ గారి సేవలు స్ఫూర్తిదాయకం

- కాంగ్రెస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మకి గౌరవంగా యూనివర్సిటీ పేరు నామకరణం



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వీరానారి, భూమి కోసం భుక్తికోసం, రజాకార్ల పై రైతంగా సాయుధ పోరాటాలు చేసి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచినా దీరవనీత చాకలి ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారికంగా నిర్వహిస్తున్న చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ న్యూ శాయంపేట జంక్షన్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్లు సత్య శారదా, ప్రవీణ్య గార్లతో కలిసి పూలమాల వేసి నివాళీలు అర్పించారు. నాటి రజాకార్ల పాలనలో అణగారిని వర్గాల ప్రజలకు, రైతులకు తన పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి దాయకమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చాకలి ఐలమ్మ ఉనికి పూచ్చుకొని ముందుకు వెళ్తుందన్నారు. గత ప్రభుత్వ పాలకులు చాకలి ఐలమ్మ ని చిన్నచూపు చుసిన దాఖలాలను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చాకలి ఐలమ్మ సేవలకు గౌరవంగా హైదరాబాద్ లోని కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి వాటి పేరు నామకరణం చేశామని, చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేతకి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గా నియమించుకున్నామని తెలిపారు. నాడు దొరల గడిలలో గడ్డి మొలవాలనే చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆక్రమిత భూములపై ఉన్న దొరల పెత్తనాన్ని హైడ్రా ద్వారా కూకటివేళ్లతో ప్రక్షాళన చేస్తున్నారని పేర్కొన్నారు. మహానగరంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు.స్థాయికంగా ఏర్పాటు చేసిన రక్తాధాన శిబిరన్ని ప్రారంభించారు. దాతలకు ప్రశంస పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలి..

- పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి పేరు తేవాలి
- తెలంగాణ రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి





**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని లాల్ బాహుదూర్ స్టేడియంలో..34 వ జాతీయ సబ్ జూనియర్ ఖో ఖో శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా క్రీడాకారులకు రాష్ట్ర ఖో ఖో సంఘం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ తెలంగాణ డిప్యూటీ డైరక్టర్ చంద్రారెడ్డి, రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఖో ఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. ఖో ఖో క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచి ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకంక్షించారు.

# తూతూ మంత్రంగా చెరువుకట్ట మరమత్తు పనులు

- కాసుల కోసం కుకుర్తి - ఇష్టానుసారంగా నాలుగు పైపులు వేసి తూతూ మంత్రంగా చేతులు దులుపుకున్న వైనం - పది రోజులకే చినుకు పడితే చిత్తడవుతున్న రోడ్డు
- ఇప్పటికైనా అధికారులు స్పందించి గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలి

**కురవి సెప్టెంబర్26(పి.సి.డబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాల తాకిడికి కురవి మండల కేంద్రములోని పెద్ద చెరువు కట్టకు ప్రధాన రహదారికి అనుసంధానమై ఉన్న రోడ్డు వరద తాకిడికి పూర్తిగా ధ్వంసం అయింది.పలు పత్రికల వరసకథనాలతో స్పందించిన స్థానిక ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ చొరవ తీసుకుని మరమత్తులు చేయించాలని అధికారులను ఆదేశించారు.మరమత్తుపనులను గుత్తేదారుకు అప్పగించడంతో తాను కాసుల కోసం కక్కుర్తి పడి ఇష్టానుసారంగా నాలుగు సిమెంట్ పైపులు వేసి తూతూ మంత్రంగా మట్టి పోసి చేతులు దులుపుకున్నారు. అతి సమీపంలోనే బతుకమ్మ, దేవి నవరాత్రులు నిర్వహించాల్సి ఉండగా పోసిన పదిరోజులకే చినుకు పడితే చిత్తడవుతున్న రోడ్డును చూసి ప్రజలు జంకుతున్నారు.అనుకోని ప్రమాదం సంభవిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని స్థానికులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గుత్తేదారు పై చర్యలు తీసుకోవాలని మరమత్తు పనులును పటిష్టంగా చేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గురువారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి,మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ వారి జయంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళు లు అని మహిళలందరూ చాకలి ఐలమ్మ ను ఆదర్శ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల, పట్టణ, గ్రామ స్థాయిల నాయకులకు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి బ్యాంక్‌నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన టేస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట మున్సిపాలిటీలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) బ్యాంక్ నీ తెలంగాణ రాష్ట్ర కో– ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. రుణమాఫి 2024 కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని,అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలిడ్ ఆధార్లుగా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆదార్ కాపీలను సమర్పి ంచి రైతులకు లబ్ధి చేకూరేల చేయాలని అన్నారు. బంగారం రుణాలు, లోన్ రికవరీ పై దృష్టి సారించాలని బ్యాంక్ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. చైర్మన్ వెంట ప్యాక్స్ చైర్మన్ రాజేష్ ఖన్నా, బ్యాంక్ మేనేజర్ సమత,బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

# పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కేటీఆర్



**గంగాధర, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బొయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో శ్రీమతి/శ్రీ లక్ష్మీ – కేశవరావు ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన చొప్పదండి నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు, సిరిసిల్ల శాసన సభ్యులు కెటిఆర్ . మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## జోరుగా జరుగుతున్న ఆటో యూనియన్ అధ్యక్షుని ఎన్నికల ప్రచారం...



**వేములవాడ, సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** వేములవాడ ఆటో యూనియన్ అధ్యక్షుని ఎన్నికల ప్రచారంలో భాగంగా అనుపురం ఆర్ఆర్ కాలనీ చింతల్, టాన గ్రామాలలో ప్రచారం లో చాప కింద నీరులా దూసుకుపోతున్న సయ్యద్ ఉమర్ మార్పు మంచిదే అంటున్న ఆటో కార్మికులు కొత్తతరం రావాలి అని కోరుకుంటున్నమని ఆటో కార్మికులు అంటున్నారు, మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి తనను గెలిపించాలని ఆటో యూనియన్ కార్మికుల ఓటర్లను సయ్యద్ ఉమర్ కోరుతున్నారు.

## చాకలి ఐలమ్మజయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, సెప్టెంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం వెలిచాల గ్రామంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ గారి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

## కేటీఆర్‌ను కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని, ఉమ్మడి వరంగల్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు వినోద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. లీగల్ సెల్ అధ్యక్షులు వెంట జనరల్ సెక్రెటరీ శివరాజ్ ఉపాధ్యక్షుడు శ్రీరాం కిరణ్ కుమార్ ఉన్నారు.

## ఫెర్టిలైజర్ షాపులపై కురవి మండల వ్యసాయాధికారి తనిఖీలు

### - వ్యవసాయాధికారి నరసింహారావు



**కురవి,సెప్టెంబర్ 26,(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రము లోని ఫెర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి నరసింహ రావు.అధిక ధరలకు మందులకు విక్రయాలు జరిపితే షాపు లు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ఆధార్ కార్డు ద్వారా మాత్రమే లావాదేవీలు నిర్వహించాలని దుకాణా దారుల నిర్వాహకులకు ఎఒ సూచించారు.

## హన్మకొండ కలెక్టరేట్‌లో జాబ్ మేళా

**హన్మకొండ, సెప్టెంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన కార్యాల యంలో శుక్రవారం రోజున జాబ్ మేళా నిర్వహి ంచనున్నట్లు హన్మకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీలో పని చేసేందుకు ఉద్యోగులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్, హన్మకొండ , వరంగల్, ప్రాంతాల్లో పని చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 78933 94393 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## వెనుకబడిన తరగతుల బాలికల కళాశాల వసతి గృహ సముదాయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 26(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని వెనుక బడిన తరగతుల బాలికల కళాశాల వసతి గృహ సముదాయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ ను,కిచెన్ షెడ్ ను పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను, మెనును అడిగి తెలుసుకున్నారు. ప్రాంగణంలో మొక్కలు క్రమ పద్ధతిలో పెంచాలని తెలిపారు. వసతి గృహంలో బాలికల కు సరిపడా బెడ్స్ ను మంజూరు చేస్తాము అని అన్నారు. కోతుల బేడద లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలి అని అన్నారు.మంచిగా చదువుకొని భవిష్యత్ లో రాణించాలని విద్యార్థుల కు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఎం అనిల్ ప్రకాష్, వార్డెన్ శ్రీదేవి ఉన్నారు.

## నిత్యవసర వస్తువులను బ్లాక్ చేస్తే సీపీఐ ఆధ్వర్యంలో గోదాములపై దాడులు చేసి పేదలకు పంచుతాం

- **ధరల నియంత్రణకు తక్షణమే పాలకులు, అధికారులు, రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి: సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 26(పీసీడబ్ల్యూ న్యూస్):** నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని, ధరల పెరుగుదలను పసిగట్టి నిత్యవసర వస్తువులను బ్లాక్ చేస్తే వ్యాపారుల గోదాములపై సీపీఐ ఆధ్వర్యంలో దాడులు చేసి వాటిని పేదలకు పంచుతామని,ధరల నియంత్రణ కోసం తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారుల,రాజకీయ పార్టీల తో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి డిమాండ్ చేశారు.పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ నగరంలోని అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం నుండి కూరగాయల మార్కెట్, ప్రకాశం గంజి వరకు ధరలు పెరిగిన ఉల్లిగడ్డ,ఎల్లిగడ్డ,నూనె ప్యాకెట్లు తలపై పెట్టుకొని,మెడలో వేసుకొని విన్నూత్ననంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజలను పట్టించుకోవడంలేదని,ఆదానీ, అంబానీ,కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా వ్యవహరిస్తున్నాడని, విచ్చలవిడిగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగినా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నాడని, 12 శాతం ధరలు పెంచి పేదల జీవన ప్రమాణాలపై దెబ్బతీస్తున్నాడని ధరలు ఇలా పెరుగుతూ పోతే సామాన్యుని పరిస్థితి ఏమిటి నిత్యం వంటకు ఉపయోగపడే ప్రతి వస్తువు ధరలు విపరీతంగా పెరిగాయని ధరలను నియంత్రించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వెంకట స్వామి ఆరోపించారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ప్రజల జీవన ప్రమాణాలను పెంచకపోగా పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణకు ఏమాత్రం కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదని,రాష్ట్రంలో వాటిని నియంత్రించడం లేదని, నిత్యవసర వస్తువుల ధరలపై అధికారుల నియంత్రణ కొరబడిందని, ధరలను నియంత్రించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ మే అధికారులతో,రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని వెంకటస్వామి డిమండ్ చేసారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు,కిన్నెర మల్లవ్వ,బీర్ల పద్మ,బోయిని తిరుపతి,పిట్టల సమ్మయ్య, బ్రామండ్లపెల్లి యుగంధర్,కంది రవీందర్ రెడ్డి,బోనగిరి మహేందర్, నాయకులు చెంచల మురళి, నల్లగొండ శ్రీనివాస్,ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, పారునంది రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఈసిఐఎల్ చౌరస్తాలో విరానారి ఐలమ్మ జయంతి ఉత్సవాలు: గొడుగు యాదగిరిరావు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 26,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈసిఐఎల్ చౌరస్తాలోని వీరనారి ఐలమ్మ జయంతి ఉత్సవాలు తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో పూల తో గొప్పగా జరిగాయి,ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించగా ప్రముఖ రచయిత పి.బి చారి, ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు జే చంద్రశేఖర్, స్ఫూర్తి గ్రూప్ సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ, కాప్రా సర్కిల్ నాయకులు శ్రీనివాసులు వీరనారి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జె చంద్రశేఖర్ మాట్లాడుతు ఐలమ్మ తమ భూమిని రక్షించుకోవడం కోసం, తను సాగుబడి చేసిన పంటను దొరలు దోచుకెళ్తుంటే సంఘం సహాయంతో ఎదురించి నిలబడి పంటను రక్షించుకోవడం జరిగిందని చెప్పారు. తర్వాత కాలంలో సంఘం నాయకత్వంలో కమ్యూనిస్టుల యొక్క సహాయ సహకారాలతో తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగటానికి ఆమె చేసిన పోరాటం ఒక మలుపు తిరిగింది అని చెప్పారు. దొడ్డి కొమరయ్య మరణం తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని చెప్పారు. వీరనారి ఐలమ్మ జీవితకాలం కమ్యూనిస్టుగా జీవించి ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని చెప్పారు. సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతు తెలంగాణ సాయుధ పోరాటంలో బంధగీ, వీరనారి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, ముఖ్దుం మోయుద్దిన్ లాంటి పోరాటయోధుల ఫలితంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిచి అనేకమంది రైతులకు భూములు లభించాయని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రధాన భూమిక నిర్వహించిన వీరనారి ఐలమ్మకు జేజేలు చెప్పారు. కాప్రా సర్కిల్ నాయకులు శ్రీనివాస్ ఐలమ్మ కు విప్లవ జేజేలు చెప్పారు. చంద్రశేఖర్, పి బీ చారి, శ్రీమన్నారాయణ, జి శివరామకృష్ణ, శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, ఉన్నికిష్ణన్, వెంకటేశ్వరరావు, అశోక్, కోమటి రవి, జయరాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ, ఈబీసీ విద్యార్థులకు జ్యోతిబాపూలే వారి స్కాలర్షిప్ చివరి తేదీ...




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మరియు వీణవంక మండలంలోని బిసి మరియు ఈబీసీ విద్యార్దులకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి మరియు ఈబీసీ, విద్యార్థుల కోసం మహాత్మ జ్యోతిబాపూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ (విదేశీ విద్య నిధి పథకం) కోసం దరఖాస్తు రిజిస్ట్రేషన్ చివరి తేదీ 15-10-2024, వెనుకబడిన కులాలు (బిసి మరియు ఈబిసి) విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకున్న నిరుపేద విద్యార్థులు సిఇఒ/I20 మరియు వీసా ఉన్న విద్యార్థులు ఓవర్సీస్ (MJPOVN) స్కాలర్షిప్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. తెలంగాణ ఈపాస్ వెబ్సైట్: లో అప్లై చేసుకోవాలి. ఈ పథకం కింద ఇరవై లక్షలు ఆర్థిక సహాయం స్కాలర్షిప్ ను అందజేస్తారు. ఇరవై లక్షల సహాయంకి దరఖాస్తు. మార్గదర్శకాలు:ఆదాయ ప్రమాణాలు బిసి, ఈ బీసీ కుటుంబంలో ఆదాయం సంవత్సరానికి ఐదు లక్షలు కంటే తక్కువ ఉండాలి, అర్హత గల దేశాలు యుఎస్ఎ, యుకె, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, సింగపూర్, జపాన్,దక్షిణ కొరియా,ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్, బిసి మరియు ఇబిసి విద్యార్థులకు ఈ దేశంలోకి వెళ్లి చదువుకోవచ్చు, స్కాలర్షిప్ గ్రాంట్ ఇరవై లక్షలు వరకు లేదా అడ్మిషన్ లెటర్ ప్రకారం ఏది తక్కువ అంటే వన్ వే ఎకనావిక్ టికెట్ మరియు వీసా చార్జీలు, ఒక కుటుంబం నుండి ఒక బిడ్డకు మాత్రమే అర్హులు, గ్రాడ్యుయేషన్ లో 60% మరియు GO ప్రకారం, జిఆర్ఈ/జి ఎమ్ ఎ టి/టి ఓ ఎఫ్ ఇ ఎల్/ఐ ఈ ఎల్ ఎస్ టి ఎస్/పి టి ఇ, మార్కుల నుండి మీరు అడ్మిషన్ తీసుకుంటున్న విశ్వవిద్యాలయాలు మెరిట్ జాబితాలోకి రావడానికి పైన పేర్కొన్న స్కోర్ లో ఏదైనా రెండు కలిగి ఉండటం తప్పనిసరి వాటిని అవసరం సూచన కోసం జీవోఎంఎస్, నెంబర్ 22 మరియు జీవో ఎంఎస్ నెంబర్ 66 లో చూడండి మెరిట్ ల జాబితా జనరేషన్ వెయిటేజ్ కోసం 60%, జి ఆర్ ఈ, జి ఎం ఎ టి, వెయిటేజ్ 20%, (TOEFL) టి.ఓ.ఇ.ఎఫ్.ఎల్, ఐ.ఈ.ఎల్.టి.ఎస్, పిటిఈ 60% వెయిటేజ్ 20%, జిఓ, బిసి మరియు ఇబిసి,విద్యార్థులకు మంచి అవకాశం ఈ మార్గదర్శకాల అర్హతలు ఉన్న అందరూ అప్లై చేసుకోండి, విదేశాల్లో నాణ్యమైన మంచి ప్రమాణాల ఉన్నత విద్యను అభ్యసించగలరని కోరుకుంటున్నాను.

## కాంగ్రెస్‌సభ్యుత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని 9వ డివిజన్ లో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలి ఆదేశల మేరకు మాజీ కార్పొరేటర్ టేల భూమయ్య సమక్షంలో, 9వ డివిజన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్లం కనకలక్ష్మి ఆధ్వర్యంలో డివిజన్ లోని పలు మహిళలకు మహిళా కాంగ్రెస్ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్లం కనకలక్ష్మి మాట్లాడుతూ ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ ప్రజాసంక్షేమ, పారదర్శకపాలన అందిస్తూ ప్రజామన్నన పొందిందని తెలిపారు. శక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌలభ్యం పొందుతున్నారని, దీనిని సద్వినియోగం చేసుకుని కోట్లాది మంది మహిళలు ఆలయాల సందర్శన చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న వారిలో శ్రీమతి అంజలీ, రమ, ప్నజిత, తిరుమల, శ్రీవాని, మున్న తదితరులు ఉన్నారు.

## అన్ని జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీని బలోపేతం చెయ్యండి...

- **అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగుల సంఘాల నాయకులకు తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్స్ పెన్షనర్స్ కార్మికుల రాష్ట్ర జేఏసీ కార్యదర్శి ఎండి.మహమ్మద్ హుస్సేన్ పిలుపు**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసీ డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్ నాన్ గెజిటెడ్ టీచర్స్ పెన్షనర్స్ కార్మికులు అందరము కలిసి మన యొక్క సమస్యల పరిష్కారం కొరకు ఒకటై ముందుకు నచినట్లైతే మన సమస్యలు పరిష్కారం కావడానికి చాలా మంచి అవకాశం అని తెలంగాణ ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్స్ పెన్షనర్స్ కార్మికుల తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ కార్యదర్శి ఎండి ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా ఏండి ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అందరు ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన నాలుగు డిఏలు 51 శాతం ఫిట్మెంట్ అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి లకు ఎండి ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు కొన్ని సంవత్సరాలుగా మెడికల్ బిల్ సలండర్ లీ వులు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన గ్రాజువేట్ బిల్లు ఇలాంటి అన్ని రకాల ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరైనట్లు చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వానికి ఎండి ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు ఇలాంటి అన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా కేంద్రాలలో తెలంగాణ ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్స్ పెన్షనర్స్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీలను బలోపేతం చేసినట్లయితే ఇలాంటి అన్ని సమస్యలు ప్రభుత్వం ద్వారా పరిష్కారం కావడానికి ఇదే మంచి అవకాశం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు క్యాబినెట్ మంత్రులు వెంటనే అతి అవసర సమావేశం జరుపుకొని ఉద్యోగుల సంబంధించిన అన్ని రకాల సమస్యలపై చర్చించినట్లయితే బాగుంటుందని తెలంగాణ ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గజిటెడ్ టీచర్స్ పెన్షన్స్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల జేఏసీ సంఘంలో లచ్చిరెడ్డి సంఘం కూడా వచ్చి మా దాంట్లో విలీనం కావాలని లచ్చిరెడ్డి వర్గానికి ఎండి ముజాహిద్ హుస్సేన్ పిలిపించారు అందరం కలిసి అందరూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు భుజం భుజం కల్పినట్లైతేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఎండి. ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా అన్నారు.

# తరతరాలుగా దోపిడికి అనిచివేతలకు గురి అవుతున్న శ్రామిక గొంతుకే "శ్రామిక మార్గం"

● అభ్యుదయ కవి, కళాకారుడు ఎస్.కె.మీరా ● జవహర్ నగర్‌లో మూడవ సంచికను ఆవిష్కరించిన ప్రజా సంఘాల నాయకులు ● ప్రజల పత్రికగా శ్రామిక మార్గం అని సంపాదకులు మోహన్ బైరాగి స్పష్టం



**జవహర్ నగర్, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూర్జువ ఉంపుడుగత్తే పత్రికలకు ప్రత్యన్మాయమే శ్రామిక గొంతుక "శ్రామిక మార్గం" మాస పత్రిక అని అభ్యుదయ కవి, కళాకారుడు షేక్ మీరా స్పష్టం చేశారు. సెప్టెంబర్–26, 2024, గురువారం రోజు మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగర్ అంబేద్కర్, బాబుజగ్జీవన్ రావు విగ్రహాల వద్ద జరిగిన కార్యక్రమానికి ఇఫ్టూ నేత షేక్ షావలి అధ్యక్షత వహించారు. ప్రపంచ వ్యాప్తంగా శ్రామికలోకం తమ మనుగడలో బాగంగా జరుపుతున్న ఉద్యమాలకు సంఘీభావంగా, వారి హక్కుల పరిరక్షణను ఎత్తిపడుతూ, పీడిత ప్రజల మాస పత్రికగా ముందుకు తెస్తున్న సంపాదకులు మోహన్ బైరాగి అని వివిధ ప్రజాసంఘాలకు చెందిన నేతలు అభినందించారు. ఇటీవల ప్రపంచీకరణ, ప్రవేటీకరణ కార్పొరేటీకరణ, కాషాయి కరణ వేగంగా అమలు జరుగుతున్న సందర్భంలో అన్ని వర్గాల ప్రజలతో పాటు శ్రామిక వర్గం తమ జీవన మనుగడ కొరకు తీవ్రంగా ఉద్యమిస్తున్నారని అన్నారు. పత్రిక సంపాదకులు మాట్లాడుతూ రెక్కలు, ముక్కలు చేసుకొని ,దేశానికి సంపదలు సృష్టిస్తున్న కార్మిక జీవితాలు నేడు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో శ్రామిక మార్గం లాంటి ప్రజల పత్రిక అవసరాన్ని గుర్తించి తెస్తున్న భావజాల మాస పత్రికను ఆదరించాలని మోహన్ బైరాగి పేర్కొన్నారు. మొదటి సంకను జగద్గిరి గుట్టలో సామాన్య భవన నిర్మాణ కార్మికుడే ఆవిష్కరించి, రెండవ సంచికను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో, నేడు స్థానిక జవహర్ నగర్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల మూడవ సంచిక ఆవిష్కరణ జరగడం వలన ఎంతో స్ఫూర్తిని, సంతృప్తిని అందించిందని అన్నారు. ఈసందర్భంగా శ్రామిక మార్గం మాస పత్రిక వారి ఆశయాలకు, ఆకాంక్షాలకు అణుగుణంగా నడిచే క్రమంలో తమవంతు పాత్ర, సహకారం తప్పక ఉంటుందని ఇఫ్టూ నేత శివబాబు, డి.యాదన్న, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రవీణ్, సిపిఐ నర్సింహా, పిడిఎం చంద్రమౌళి, పికెఎం డి.జాన్, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, ఐపిఓడబ్ల్యూ పి.సునీత, భహుజన సత్త బండకింది సింగరాయ గౌడ్, బీసి నేత వడ్డెర నర్సింహా, ఎమ్మార్పీఎస్ కె. వెంకటేష్, బీఎస్పీ బిర్రు యాకస్వామి, టిడిపి చెన్నాపురం యాదన్న, మారోజు సోమయ్య, దక్షిణ భారత దేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్, టివిఐవి మబ్బుబాలు, సిపిఐ జగద్గిరి గుట్ట ఉమామహేశ్వర్, క్రాంతి కళాబ్రుందం వి.వెంకటాచారి మరియు తధితురులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# తరుణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం






**వరంగల్, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తరుణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం రోజు నోటర్ డేమ్ హై స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 9 పాఠశాలల నుండి మొత్తం 142 మంది విద్యార్థులు పాల్గొని తమ సృజనాత్మకతను, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వసుధ , రామన్నరావు , డిసిపిఓ రాజు సురేష్ (లీగల్ ఆఫీసర్) హాజరయ్యారు. విద్యార్థుల ప్రతిభను వారు ఎంతో ప్రశంసించారు. జడ్జీలుగా డాక్టర్ బి. వీరన్న, కాకతీయ యూనివర్సిటీ రసాయనశాస్త్ర ప్రొఫెసర్, రజిత, స్వప్న (తెలంగాణ రాష్ట్ర మైనారిటీ జూనియర్ కళాశాల, హన్మకొండ) లెక్చరర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసుధ మాట్లాడుతూ, "విద్యార్థులలో శాస్త్రీయ ఆసక్తిని పెంపొందించడం ఎంతో ముఖ్యం. ఇలాంటి కార్యక్రమాలు కొత్త ఆవిష్కరణలకు దారి చూపుతాయి" అని చెప్పారు. రాజు మాట్లాడుతూ, "ఫోన్ అడిక్షన్ యువతలో పెద్ద సమస్యగా మారుతోంది, ఇది సృజనాత్మకతను తగ్గిస్తుంది. బాల్య వివాహాలు కూడా సమాజానికి చాలా పెద్ద సమస్య. ఈ రెండింటినీ నివారించడంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ముందుండాలి" అని సూచించారు. డాక్టర్ బి. వీరన్న మాట్లాడుతూ, "విద్యార్థులు తమ ప్రాజెక్టులలో చూపిన శాస్త్రీయ నైపుణ్యం, ఉత్సాహం అద్భుతం" అని అన్నారు. ఈ సైన్స్ ఫెయిర్, విద్యార్థులలో కొత్త ఆవిష్కరణలకు దారి చూపించేలా, వారిని మరింత ప్రోత్సహించడానికి గొప్ప వేదికగా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో తరుణి టీం, నోటర్ డేమ్ హై స్కూల్ యాజమాన్యం,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# మహిళా శిశు వికాస కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేట్ గోషన్ చైర్మన్, ఎమ్మెల్యే.



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని దుర్గబాయి మహిళా శిశు వికాస కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరే గోషన్ చైర్మన్ బండ్రు శోభారాణితో కలసి సందర్శించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మహిళా ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించి మహిళాల అభివృద్ధి కోసం ఆనాడు కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల హయాంలో ఏర్పాటు చేసిన మహిళా ప్రాంగణాలు గత పది సంవత్సరాలుగా పట్టించుకున్న నాథుడు లేడని అన్నారు.ఎంతో విశాలంగా తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కరీంనగర్ మహిళా ప్రాంగణన్ని త్వరలోనే అభివృద్ధి చేసి దీని ద్వారా మహిళాలు ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తామని అన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మహిళల స్వయం ఉపాధి పొందటం కోసం అనేక శిక్షణ కార్యక్రమాల నిర్వహించడానికి మహిళా అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ప్రణాళికలు రూపొందించం త్వరలోనే కరీంనగర్లో కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. చెట్లపొదలు గడ్డి,చెత్త చెదారంతో నిండిపోయిన మహిళా ప్రాంగణనికి నెల రోజుల్లో చెత్తను తొలగించి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు.అనంతరం మహిళా ప్రాంగణం ఆవరణలో మొక్కలు నాటారు.

# రోడ్డును బాగు చేయించండి సారూ...! అన్నదాతలకు సహకరించండి

● తహసీల్దార్‌ను కలిసి తమ గోసను వెల్లడించిన రైతులు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 26(పీసీడబ్ల్యూ న్యూస్):** వర్షాలతో పాడైపోయిన రోడ్ ను బాగు చేయించండి సారూ అంటూ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి పరిధిలోని పొగాకులపల్లె రైతులు గురువారం తహసీల్దార్ విజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం ద్వారా కోరారు.ఇటీవల కురిసిన వర్షాల వల్ల పొగాకులపల్లె నుండి రామకృష్ణకాలనీ కి వెళ్లే రోడ్ గుంతలతో ధ్వంసం అయింది.మందు బస్తాలు,వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలను తీసుకెళ్లేందుకు, కూలీలను తరలించే వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బందిగా ఉంటుందని రైతులు తహసీల్దార్ కు వివరించారు.గతంలో కూడా రోడ్ ఎన్నోసార్లు వర్షాల తాకిడికి చెడిపోయినప్పటికి రైతులే సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించుకున్నామని వినతిపత్రం లో పేర్కొన్నారు. వరికోతల తర్వాత కల్లాల నుండి ఐకెపి కేంద్రానికి దాన్యాన్ని తరలించేందుకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా రోడ్ నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని తహసీల్దార్ ను కోరారు.పొగాకులపల్లె రైతులు సుగుర్తి జగదీశ్వరాచారి,నాంపెల్లి అంజయ్య, బొంతల శ్రీనివాస్, మల్లయ్య, ముంజ రమేష్, అనిల్, గూల్ల సంతోష్, పండుగ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంగాధర లోచాకలి ఐలమ్మ గారి జయంతి వేడుకలు



**గంగాధర, సెప్టెంబర్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధరఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధర లో చాకలి ఐలమ్మ గారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ ఏ. సత్యనా రాంజనేయ గారు మాట్లాడుతూ సాకలి ఐలమ్మ గారి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, తెలంగాణ ఖ్యాతిని తెలంగాణ పోరాట పటిమను ప్రపంచానికి తెలియజేసిన వీర మహిళా చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అనంతరం ఎన్ఎస్ పి.ఓ. (NSS P.O) ఎల్. సురేష్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పేదల విముక్తి కోసం పోరాటం సలిపిన మహా వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు అనేక మంది స్త్రీలను మేల్కొల్పి దున్నేవారికి భూమి దక్కాలని, సమాజంలో అసమాన తలను తొలగించాలని తన జీవితకాలం ఉద్యమం కొనసాగించారు. ఆమె అందించిన పూర్తి సహకారం నేటి మహిళా లోకానికి ఎంతగానో తోడ్పడుతుందని, చాకలి ఐలమ్మ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అందరూ ముందుకు నడవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 30న కరీంనగర్‌లో ఖిరాతే ఖురాన్ ప్రదర్శన విజయవంతం చేయండి...

● జామియతుల్ ఖుర్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 30వ తేదీన నగరంలోని కాశ్మీర్ గడ్డ షాలిమార్ ఫంక్షన్ ప్యాలెస్ లో ఇస్లాం ధర్మం పవిత్ర గ్రంథం ఖురాన్ మజీద్ పఠించడడంతో పాటు రాష్ట్రస్థాయి ఖిరాతే ఖురాన్ ప్రదర్శన ఆధ్యాత్మిక జల్సా సదస్సు నిర్వహిస్తున్నట్లు జామియాతుల్ ఖుర్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ వివరాలను ఒక ప్రకటన లో గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సుప్రసిద్ధ పేరుగాంచిన ఖారీ సాబ్ లు ఖిరాత్ ను ప్రదర్శించేందుకు విచ్చేస్తున్నారని చెప్పారు. ఖారీ అబూ బకర్, ఖారీ అబ్దుల్ రహీం, ఖారీ మహమ్మద్ సయీద్, ఖారీ అబ్దుల్ బారిలు ఖిరాత్ ను చదివే ప్రదర్శన ఉంటుందన్నారు. జల్సా కన్వీనర్ గా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్, హాఫీజ్ వసిముద్దీన్ లు వ్యవహరిస్తారని చెప్పారు. ఈఆధ్యాత్మిక ఖిరాత్ ప్రదర్శన జల్సా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని నలుమూలల నుంచి ఇస్లామీయ ధార్మిక పండితులు ముస్లింలు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రాంలీలా మైదాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** దసరా ఉత్సవాలు నిర్వహించనున్న ఎల్ఎండి కాలనీలోని రాంలీలా మైదానాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం సాయంత్రం సందర్శించారు. ఎస్సారెస్పీకి చెందిన ఈ మైదానంలో విజయ దశమి వేడుకలను నిర్వహించడం ఆనవాయితీ వస్తోంది.ఈ సంవత్సరం కూడా ఈ మైదానంలో దసర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించతలపెట్టిన నేపథ్యంలో ఎమ్మెల్యే మైదానాన్ని పరిశీలించారు. మైదానం అంతటా కలియ తిరిగి ఎక్కడెక్కడ ఏ విధమైన ఏర్పాట్లో చేయాలో దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులకు తగు సూచనలు చేశారు. దసరా వేడుకలను ముఖ్యంగా సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడకి తరలి వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెంట దసరా ఉత్సవ కమిటీ కన్వీనర్ కుంట రాజేందర్ రెడ్డి, కో–కన్వీనర్ గవ్వ రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, ఎస్.కొండల్ రావు, మాచర్ల ఆంజయ్య, బుధారపు శ్రీనివాస్ , తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి, గూడ కమలాకర్, దుర్గా ప్రసాద్, రఘునాథ రావుతోపాటు మహాత్మనగర్ యువకులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవం

ప్రజల ఆరోగ్య కోసం పనిచేసే వ్యక్తులు ఫార్మసిస్టులు



**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబరు 26(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని లైన్స్ క్లబ్ ఆఫ్ లోని ఫార్మాసిస్టులుమా జీవితాల శ్రేయోభిలాషులు, వైద్యులకు మిత్రులు ,నిత్యం ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం పనిచేసే వ్యక్తులు, రాజకీయ పార్టీలు బందులకు పిలుపుల వారి దుకాణాలు తీసి ,ప్రజలకు నిత్యం మందులిస్తూ, ప్రజల ఆరోగ్య సంరక్షకులు, నిత్యం అందుబాటులో ఉంటున్న మా ఫార్మసిస్టులు లయన్ కోనే ప్రభాకర్, దామర సరేష్ , దామెర శ్రీదేవి, దారం కుమారస్వామి, మాదారపు వేణుగోపాల్ , ముడుపు రవీందర్ రెడ్డి , లయన్ వేముల రమేష్, నాల్ల చెందులను , పారుపల్లి పరమేశ్వర్ ( ప్రభుత్వ ఫార్మసిస్ట్) వారి సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు నవీన్ కుమార్ అధ్యక్షతన ఘనంగా సన్మానించనైనది. ఏ డి సి ఎస్ రేగురి వెంకన్న ప్రధాన కార్యదర్శి తమ్మి రమేష్, కోశాధికారి బోనగిరి శంకర్, వింజమూరు సుధాకర్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోశాల పరిశీలన



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని వినాయకపురం చిలకల గండి ముత్యాలమ్మ తల్లి దేవస్థానం ఆవరణలో ఉన్న గోశాలను లయన్స్ క్లబ్ ప్రముఖులు పరిశీలించారు. గోశాల అభివృద్ధికి తోడ్పాటుగా పనులను శ్రీకారం చుట్టేందుకు లైన్స్ క్లబ్ ముందుకు వస్తుంది. గోశాలకు పకడ్బందీగా ఏర్పాట్లు లేకపోవడంతో గోవుల సంరక్షణ కోసం మరింత మెరుగుపరిచేందుకు సుమారు రెండు లక్షల రూపాయలతో గోశాలకు ఆనుకొని ఉన్న షెడ్డు పనులు పూర్తి చేసేందుకు పరిశీలించారు. చుట్టూ ప్రక్కల ఫినిషింగ్, ఆవరణలో గడ్డి విత్తనాలు నాటి గోవులకు గడ్డి ఉపయోగపడే విధంగా చేయాలని నిర్ణయించుకున్నారు. చిలకల గండి ముత్యాలమ్మ ఆలయానికి వచ్చిన సందర్శకులు గోశాలకు వచ్చే విధంగా అభివృద్ధి పనులు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు దూబకుంట్ల దుర్గారావు, %ఖ% మోహన్ రావు, బిర్రం వెంకటేశ్వరరావు, నల్లపు లీలప్రసాద్, తమ్మిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల పై తనిఖీలు

- వ్యవసాయ విస్తరణ అధికారి గుంటక నరసింహారావు



**కురవి సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని వివిధ పురుగుమందుల దుకాణాల పై వ్యవసాయ విస్తరణ అధికారి గుంటక నరసింహారావు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్లు తమ ఎరువులు, పురుగు మందు, విత్తనముల లైసెన్సులను షాప్ నందు ప్రదర్శించాలని ఎమ్మార్పీ ధరలతో కూడిన స్టాకు వివరాలను షాప్ నోటీసు బోర్డులో ప్రదర్శించాలని తెలిపారు. పురుగు మందులు తీసుకున్న రైతులకు బిల్లులు ఇవ్వాలని హెచ్చరించారు. ఆధార్ కార్డు ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు. అధిక ధరలకు విక్రయాలు జరిగినట్లయితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హెచ్చరించారు.

# హెల్త్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు,సెప్టెంబర్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం వెలిచాల గ్రామంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంచేతులమీదుగాగ్రామపంచాయతీమల్టీపర్పస్ కార్మికులకుహెల్త్ కార్డులను పంపిణీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులలో హెల్త్ కార్డులను సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఎంపీడీవో రాజేశ్వరి ఎంపీ ఓ రాకేష్ మాజీ ఎంపీపీ వీర్ల నరసింగ రావు తదితరులు పాల్గొన్నారు.



## విజయ దశమి (దసరా)రోజున ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే రామ్ లీలా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

- రామ్ లీలా కన్వీనర్ కుంట రాజేందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 26(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజున ఎల్ ఎం డి కాలనీలోని శ్రీ వెంకటేశ్వరఆలయం ముందు నిర్వహించేటువంటి రామ్ లీలా కార్యక్రమం ని ఎంతో వైభవంగా నిర్వహిస్తారు ఈ కార్యక్రమానికి కరీంనగర్ అలాగే మానకొండూరు నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో ఇక్కడికి చేరుకొని రామ లీల కార్యక్రమాన్ని తిలకిస్తారు మహాత్మా నగర్ గ్రామ ప్రజలు దసరా రామ్ లీలా ఉత్సవాన్ని తమ భుజాలపై వేసుకొని ప్రతి ఒక్క సభ్యుడు కమిటీ మెంబర్ గా వ్యవహరించి ఈ ఉత్సవానికి వచ్చేటువంటి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మహాత్మా నగర్ గ్రామ ప్రజలపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రామ్ లీలా కన్వీనర్ కుంట రాజేందర్ రెడ్డి కమిటీ సభ్యులు కేతిరెడ్డి ఎల్లారెడ్డి,గూడ కమలాకర్, మాజీ ఉపసర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి ఇనుకొండా నాగేశ్వర్ రెడ్డి,, జక్కని రవీందర్, అడిశేర్ల సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గవ్వ రవీందర్ రెడ్డి, తిరుపతి, దుర్గాప్రసాద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం..

- తెలంగాణ తరహాలోనే ఉద్యమ పోరాటం చేస్తాం
- బీసీల రాజ్యాధికార కోసం ఐక్య పోరాటం చేద్దాం
- బీసీలకు పిలుపునిచ్చిన రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్





**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆధిపత్య వర్గాల పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడి దొరల గడిలను పెళ్లు మనిపించిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, ప్రొఫెసర్ జయశంకర్, కొండ లక్ష్మణ్ బాపూజీల స్ఫూర్తితో ఉద్యమ పోరాటం చేసి బీసీ రాజ్యాధికారం సాధిస్తామని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ అన్నారు. గురువారం హరిత హోటల్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో బీసీ రాజ్యాధికార రౌండ్ టేబుల్ సమావేశం బీసీ రాజ్యాధికార హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాజు యుగంధర్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిసి కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని కామారెడ్డి డిక్లరేషన్ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధి రామయ్య చేత ప్రకటన చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా సామాజిక న్యాయం మా ప్రథమ కర్తవ్యం అన్న కాంగ్రెస్ పార్టీ త్వరలో బీసీ కమిషన్ ద్వారా కుల గణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, లేని పక్షంలో బీసీలు కన్నెర్ర చేయక తప్పదని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 33% ఉన్న బీసీ రిజర్వేషన్లను, 22% కు తగ్గించి ఎన్నికలకు వెళ్లిందని, అలాంటి పార్టీకి బీసీలు, బడుగు బలహీన వర్గాలు ఎలా గుణపాఠం చెప్పారో అందరికీ తెలిసిందే అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షాన ఉంటుందో అగ్ర కులాల వైపు ఉంటుందో తేల్చుకోవాలన్నారు. ఈ బీసీ రాజ్యాధికార రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దారం జనార్ధన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ , బీసీ రాజ్యధికార సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాజు యుగేందర్ యాదవ్ , రాష్ట్ర యువజన కార్యదర్శి ఊరుగొండ శివ , ప్రొఫెసర్ తిరునహరి శేషు , సాయిని నరేంద్దర్ , అడ్వకేట్లు సట్ల రామనాధం , ప్రవీణ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు ఏకాంబరం చిరంజీవి, పోపా నాయకులు మాటేటి అశోక్ ,దామెర కొండ కొమురయ్య బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు కత్తుల కవిత ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్య అధ్యక్షురాలు ఇమ్మడి ప్రసన్న కురుమ సంఘం నాయకులు అన్న రాజు సాయి నరేందర్ వద్నాల నరేందర్ ధారబోయిన సతీష్ శృంగారపు భాస్కర చారి వంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఏవివి కళాశాలలో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా






**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారం వరంగల్ పట్టణంలోని ఏ వివి కళాశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను సామజిక సమస్యలకు పరిష్కారం చూపేలా విద్యార్థుల ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావడంతో పాటు వారు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయుక్తమవుతాయన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే ఉద్దేశంతో జిల్లాస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రకృతికి దగ్గరగా పరిశోధనలు జరుగాలని అభిప్రాయపడ్డారు. సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలన్నారు. రాబోయే రోజుల్లో కొత్త కొత్త ఇన్నోవేషన్ రూపకల్పన జరగాలని,ఇక్కడి ప్రదర్శనలు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించ బడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొంటున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన 45 రకాల ఎగ్జిబిట్స్ ను సందర్శించి, పరిశీలించారు. విద్యార్థులను ఆయా ఎగ్జిబిట్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు, సైన్స్ మేళా సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డి ఐ ఈ ఓ, డిగ్రీ కాలేజ్ నోడల్ అధికారి నవీన్, జిల్లా సైన్స్ అధికారి కో కన్వీనర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ భుజంగా రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ అధికారి శ్రీనివాస్, జిల్లా సైన్స్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను యువత కాపాడాలి

- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 26(పీసీడబ్ల్యూ న్యూస్):** మన దేశ సంస్కృతి సంప్రదాయాలను యువత కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి యువతను కోరారు. జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు సామాజిక సేవలో కృషి చేసిన యువజన స్వచ్ఛంద మహిళ సంఘాల సభ్యులకు మేమంటోళ్లను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా యువజన ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన వారికి మేమంటోలు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి స్వామి వివేకానంద చిత్రపటాన్ని యువజన సంఘాల సభ్యులు ఇవ్వడం జరిగింది. జిల్లాలోని కళాకారులు ప్రదర్శించిన యువజన ఉత్సవాలకు మంచి స్పందన లభించింది. జిల్లాలోని కళాకారులు తమ కలలను ప్రదర్శించడం జరిగింది. జిల్లా యువజన క్రీడా అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ వి.రాంబాబు యువజన అవార్డు గ్రహీతలు కళింగ శేఖర్, సత్తినేని శ్రీనివాస్, అలువల విష్ణు యువజన స్వచ్ఛంద మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వరమే న్యాయం అందించండి: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యు న్యూస్):** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు చట్టలకు లోబడి న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పెండింగ్ లో వున్న ప్రధాన కేసుల దర్యాప్తు వాటి పురోగతి, కేసుల్లోని నిందితుల అరెస్టులో ఆలస్యం అవ్వడంలో గల ప్రధాన కారణాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు, సలహాలను అందజేస్తూ కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని,అలాగే కేసు నమోదయిన వారంరోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని. స్టేషన్ అధికారులు ప్రతి రోజు ఒక గంట పాటు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, దర్యాప్తులో వున్న కేసుల్లో బాధితులకు వీల్కెనంత వరకు న్యాయం చేయాలని, ప్రజా వాణి, డీజీపి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలని,పోలీస్ అధికారుల పనితీరుపైనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు అధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం శాంతి భద్రతల అంశాలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా వుండాలని, బాలికలు, మహిళల మిస్సింగ్, ఆపరహణ కేసుల్లో ఆలసత్వం వహించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని, గతంలో నమోద్కెన గంజాయి కేసుల్లో తప్పించుకొని తిరుగుతున్న నిందితులను పట్టు కోనేందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, కమిషనరేట్ పరిధిలో నిరంతరం కార్డన్ సెర్చ్ తనీఖీలు నిర్వహించాలని, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సెఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని. ముఖ్యంగా రొడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్లు తనీఖీలు చేపట్టాలని, అలాగే ట్రిపుల్ సి విభాగం నుండి వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకొవడం జరిగిందనే దానిపై ఎప్పటికప్పుడు అధికారులు ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్,రవీందర్, అదనపు డిసిపిలు, సంజీవ్, సురేష్కుమార్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు పాల్గోన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

- తొర్రూరు తాహసిల్దార్ గడీల శ్రీనివాస్ వెల్లడి



**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని మడిపల్లి గ్రామ శివారులోగల ఆకేరువాగు నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలతో పాటు కేసులు తప్పవని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం మేరకు మడిపల్లి,కాచికల్లు మధ్యలోని ఆకేరు వాగు దగ్గర తనిఖీలకు వెళ్లగా ఒక ట్రాక్టర్ పట్టుబడిందని ఆ ట్రాక్టర్ ను సీజ్ చేసి స్థానిక తొర్రూరు పోలీస్ స్టేషన్ లో కి పంపించడం జరిగిందని అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు ట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇకపై ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లు సీజ్ చేయడంతో పాటు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం కూడా జరుగుతుందని అన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం....



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 26(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామంలో గురువారం రోజున బిజెపి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. సేవా మహా యజ్ఞం, వికసిత్ భారత్ లక్ష్యంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 2వరకు వరకు బిజెపి జాతీయ నాయకత్వం చేపట్టిన వివిధ కార్యక్రమంలో భాగంగా మానకొండూరునియోజకవర్గంలోని పచ్చునూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ప్రోగ్రాంలో భాగంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. డాక్టర్ శరత్ సాయి, బత్తిని అనిల్ గౌడ్ ,సాయి కృష్ణారెడ్డి శ్రీకాంత్ నాయక్ ,రాహుల్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి కంది రాజి రెడ్డి, కత్తి ప్రభాకర్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు శీలం కుమార్ యాదవ్, కూరాకుల రాజు ,పిన్నింటి రాజిరెడ్డి, పిట్టల సంతోష్, ముత్తనంది కొమురయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ, నకిలీ, కాలం చెల్లిన బేకరీ ఉత్పత్తులపై టాస్క్ఫోర్స్ కొరడ

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ మహా నగరంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో నాణ్యత,పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే గట్టి నిర్ణయంతో వరంగల్ పోలీసు కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా గారి ఆదేశాల మేరకు,టాస్క్ఫోర్స్ ఎ.సి.పి మధుసూదన్ గారి ఆధ్వర్యంలో వరంగల్ లో బేకరీ లలో తయారు చేయు తిను బండరాలలో వాడే ఆహార ఉత్పత్తులు కల్తీ,నాసిరకం, శుభ్రత పాటించకుండా,కాలం చెల్లినవి వాడుతున్నారు అనే సమాచారం మేరకు వరంగల్ నగరం మొత్తానికి,జిల్లా నలుమూలలకు సప్లయి చేయూ బేకరీ ఐటంలు అమ్మే సంతోష్ కుమార్ కిరణము, జనరల్ స్టోర్లో వరంగల్ టాస్క్ఫోర్స్ , ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్,ఇంతేజార్గంజ్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి అమ్మకానికి సిద్ధంగా ఉన్న మొత్తంలో అపరిశుభ్రంగా,నాసిరకంగా ఉన్న, కాలం చెల్లిన సుమారుగా 8 లక్షల విలువ గల 196 రకాల బేకరీ ఆహార ఉత్పత్తుల తయారీకి వాడే పైనాపిల్,ఆపిల్,మంగో,మరియు వివిధ పండ్ల క్రష్ లు,పపూలపై అద్దుకొని తినే చిల్లి,టమోటా సాస్ లు,స్పైసి కోసం వాడే ఫ్లేవార్లు,పౌడర్లు, చాక్లెట్ స్టిక్లు,కలర్ హోట్సు మరియు పేస్ట్ మొదలైన బేకరీ లలో తయారు చేయు తిను బండరాలకు వాడే ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని షాప్ ఓనర్ (నిందితుడు) అంచురీ సంతోష్ కుమార్ ని విచారణ నిమిత్తం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సమక్షంలో ఇంతేజార్గంజ్ పోలీసులకు అప్పగించడం జరిగింది.వ్యాపారస్తులకు సి.పి గారి హెచ్చరిక ఆహార భద్రత విషయంలో అపరిశుభ్రంగా,కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయించినా, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలు తప్పవు, ప్రముఖ బ్రాండ్లను మార్పు చేసి విక్రయాలు చేస్తున్న నకిలీ వస్తువులపై నిఘా ఉంచాం. గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006, 2011 రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నిబంధనలు పాటించని ఫుడ్ సేఫ్టీ శాఖ సహాయంతో వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం.ప్రజలకు సి.పి గారి సూచనలుఅపరిశుభ్ర,కల్తీ ఆహారం ప్రజల(పిల్లల) ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది, కాలం చెల్లిన తినుబండారాలు, స్వీట్లు, బేకరీ పదార్థాలు తిని.. చాలామంది అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. బయటి పదార్థాలు కొనే ముందు అందరూ కాలం చెల్లిన తేదీ వివరాలు చూసుకోవాలి,పాడైన ఆహార పదార్థాలు తినడం వల్ల.. విరేచనాలు, వాంతులు, గ్యాస్ట్రిక్ సమస్యలు, ఉదర సంబంధ వ్యాధుల బారిన పడుతారు, కావున సాధ్యమైనంత వరకు జంక్యూ ఆహార పదార్థాలు తినకుండా ఇంటి ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల,మన పిల్లల,కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడిన వాళ్లము అవుతాము. బారీ మొత్తంలో కల్తీ,కాలం చెల్లిన,అపరిశుభ్ర బేకరీ ఐటంలు పట్టుకోవడంలో ప్రతిభ కనపరచిన టాస్క్ఫోర్స్ ఎ.సి.పి మధుసూదన్,టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, రంజిత్ కుమార్,టాస్క్ఫోర్స్ ఎస్.ఐ శరత్ ,ఇంతేజార్గంజ్ ఎస్.ఐ వెంకన్న, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణ మూర్తి, టాస్క్ఫోర్స్ సిబ్బంది,ఇంతేజార్గంజ్ పోలీసుల ను వరంగల్ పోలీసు కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా గారు అభినందించారు.

